Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 201 | హైదరాబాద్ | ఆదివారం 14 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




# కారుణ్య నియామకం

## సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి.. కార్మికుల సంక్షేమానికి రాజీపడం

- ప్రజాస్వామ్య రక్షణలో జాగరూకతతో ఉంటాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మంచిర్యాలలో నియామక పత్రాలు అందజేత
- హాజరైన మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి, పొన్నం

**మంచిర్యాల, జూన్ 13 (ప్రజాతీర్పు):**

సింగరేణి కార్మికుల సంక్షేమం లో రాజీపడేది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి అని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, ప్రజాస్వామ్య రక్షణలో జాగరూకతతో ఉంటా మని చెప్పారు.శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో వైద్య పరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులు 335 మందికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కారుణ్య నియామక పత్రాలు అందించారు. మంచిర్యాల జిల్లాలో గూడెం సత్య నారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.70 కోట్లు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.74 కోట్ల 40 లక్షలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని, సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి అని, ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటామని తెలిపారు. వైద్యపరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన 335 మంది అర్హత గల అభ్యర్థులకు నియామక పత్రాలు అందించామని, భవిష్యత్తులో మరింత మంది అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుకుందాం అని, తెలంగాణ ఆస్తిగా తీర్చిదిద్దుదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు కోటి 25 లక్షల బీమా అందిస్తున్నామని, 30 వేల మంది ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి బోనస్ అందించామని

- మిగతా 2వ పేజీలో



# 17న ట్రంప్, మోదీ భేటీ

## వాణిజ్య ఒప్పందంపై చర్చించే అవకాశం

వాషింగ్టన్/న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 17న ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు సందర్భంగా ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నారు. వారిద్దరూ ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తారని వైట్‌హౌస్ శనివారం వెల్లడించింది. భారత్, అమెరికా మధ్య కీలక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల పట్ల వారు అభిప్రాయాలు పంచుకొనే అవకాశం ఉంది. గత ఏడాది ఫిబ్రవరి తర్వాత ఇరువురు నేతలు ముఖాముఖి భేటీ కాబోతుండడం ఇదే మొదటిసారి. అప్పట్లో మోదీ వాషింగ్టన్‌లో పర్యటించారు. తర్వాత వారు పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. టారిఫ్‌ల యుద్ధంతో భారత్, అమెరికా మధ్య సంబంధాలు కొంత బలహీనపడ్డాయి. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపేశానని ట్రంప్ పదేపదే ప్రకటించగా, భారత్ కొట్టిపారేసింది. అలాగే ఇటీవల ఒమన్ తీరంలో వాణిజ్య నౌకలపై అమెరికా దాడులు చేయడంతో ముగ్గురు భారతీయులు మరణించారు. అమెరికా చర్యను భారత్

- మిగతా 2వ పేజీలో



# బండి తొండి

- బండి సంజయ్ 840 కోట్లు నేనే తెచ్చానని తడి బట్టలతో అమ్మవారి దేవాలయంలో ప్రమాణం చేస్తారా
- జనసేన నాయకులు బేతి మహేందర్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 13 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ రెగ్యులర్ గా వచ్చే నిధులను కూడా బండి ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటని జనసేన నాయకులు బేతి మహేందర్‌రెడ్డి విమర్శించారు, ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ బండి సంజయ్ 20 వేల కోట్లకు పైగా నిధుల తెచ్చానని చెప్పిన విషయం పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అభివృద్ధినే ముసుగు లో ఆర్థిక సర్దుబాట్లతో పార్టీల నేతలు ఒకరినొకరు సహకరించుకుంటున్నట్లు పేర్కొన్నారు, 2019 నుండి నేటివరకు పార్లమెంట్ సభ్యునిగా కరీంనగర్ కు "ప్రత్యేకంగా" బండి ఏమి తెచ్చింది లేదని అన్నీ తొండి లెక్కలేని

- మిగతా 2వ పేజీలో



# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

## కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల జారీ

- ప్రస్తుత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర పదవీ విరమణ నేపథ్యంలోనే నియామకం
- 30న సేథ్ బాధ్యతల స్వీకరణ
- 40 ఏళ్ల అనుభవం.. ఆయన నేతృత్వంలో ఎన్నో ఆపరేషన్లు సక్సెస్
- సైన్యాన్ని ఆధునిక సాంకేతికత వైపు మళ్లించిన అధికారుల్లో ఈయన ఒకరు

-2లో

# రాష్ట్రవ్యాప్తంగా జోరు వాన



## రంగారెడ్డి జిల్లా కేశంపేటలో అత్యధికంగా 9.7 సెం.మీ, సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో 9.1 సెం.మీ వర్షపాతం

- హైదరాబాద్‌లో ఇంటిపై తాటి చెట్టు పడి వృద్ధురాలి మృతి
- సంగారెడ్డిలో అసిస్టెంట్ లైన్‌మన్‌కు విద్యుత్ షాక్.. దుర్మరణం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ ఆదేశం
- నేడు, రేపు రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు: వాతావరణ కేంద్రం
- 30 జిల్లాల్లో కురిసిన వర్షం.. రంగారెడ్డి జిల్లా కేశంపేటలో అత్యధికంగా 9.7 సెం.మీ

**జూన్ 13 (ప్రజాతీర్పు)**

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జోరు వాన కురిసింది. 30 జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 621 మండలాలు ఉండగా.. 435 మండలాల్లో వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఖమ్మం, కొత్తగూడెం, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, హైదరాబాద్ జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది. రంగారెడ్డి జిల్లా కేశంపేటలో అత్యధికంగా 9.7 సెంటీమీటర్లు, సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో 9.1, నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతలలో 8.5, వనపర్తి జిల్లాజానంపేటలో 7.7, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 7.9,మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్‌లో 7.8, రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో 7.7 నాగర్ కర్నూల్ జిల్లా కొడైర్, వికారాబాద్ జిల్లా బొమ్మర్ల?సపేటలో 7.0 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వర్షాలు

- మిగతా 2వ పేజీలో



# డీఆర్డీవో మరో ఘనత

- బాలిస్టిక్ క్షిపణి పరీక్ష సక్సెస్
- ఒడిశా చాందీపూర్ వేదికగా ప్రయోగం విజయవంతం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ హర్షం

న్యూఢిల్లీ, జూన్ 13: ఐదువందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే క్షిపణులను కూల్చి వేసే బహుళ అంచెల బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థ (యాంటీ షిప్ వార్‌ఫేర్ టెక్నాలజీ)పరీక్షలో డీఆర్డీడీవో విజయం సాధించింది. జూన్ 10, 11 తేదీలలో

- మిగతా 2వ పేజీలో




# వాయుసేన బలోపేతం

- భారత వైమానిక దళం దేశ రక్షణకు కవచం..
- దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్
- శిక్షణ పూర్తిచేసినవారికి ప్రెసిడెంట్స్ కమిషన్

అల్వాల్, జూన్ 13 (ప్రజాతీర్పు): పెరుగుతున్న నారీశక్తి భాగస్వామ్యం భారత వైమానిక దళాన్ని మరింతగా బలోపేతం చేసి, శక్తిమంతమైన సంస్థగా తీర్చిదిద్దుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. శనివారం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్

- మిగతా 2వ పేజీలో



# కాంగ్రెస్‌లో 'ఆడియో' కలకలం

- కోవర్టు వ్యవహారం ముగియక ముందే మరో కలవరం
- షబ్బీర్ అలీ మాట్లాడిన మాటలంటూ వైరల్
- కాంగ్రెస్ అమ్ముడుపోయే పార్టీగా మారిందనే వ్యాఖ్యలు
- పీసీసీ చీఫ్ ప్రస్తావన.. వివరణ కోరిన క్రమశిక్షణ కమిటీ
- మహిళల పరువు తీసేలా ఎవరూ వ్యాఖ్యానాలు చేయకూడదన్న మహేశ్‌గౌడ్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో ఓ ఆడియో తీవ్ర కలకలం రేపుతోంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకుడితో ఆ పార్టీ సీనియర్ నేత, సీఎం రేవంత్ సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ మాట్లాడినట్టుగా ఉన్న ఈ ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశంలో పార్టీలోని కోవర్టుల వ్యవహారం ఇంకా ముగియక ముందే..పార్టీని, పీసీసీ అధ్యక్షుడిని ఉద్దేశించి షబ్బీర్

- మిగతా 2వ పేజీలో

# డా. కొండా శ్రీధర్ బదిలీ నిలిపివేత హర్షణీయం

- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవలను కొనియాడిన సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 13:**



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కొండా శ్రీధర్ బదిలీ నిలిపివేయడం పట్ల సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు దుర్గం ప్రమీల--నగేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కొండా శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో డాక్టర్ కొండా శ్రీధర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేస్తూ, కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో క్లిష్టమైన శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే అనేక క్లిష్ట ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడం ద్వారా జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు డాక్టర్ కొండా శ్రీధర్ చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. జిల్లాలో మరింత మెరుగైన ఆరోగ్య సేవలు విస్తరించేలా ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దే దిశగా మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్య రంగం కీలక పాత్ర పోషిస్తోందని, అంకితభావంతో పనిచేసే వైద్యాధికారులను సమాజం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని దుర్గం ప్రమీల--నగేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యుడు, జర్నలిస్టు బందెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత

- 135 మంది లబ్ధిదారులకు 28 లక్షల రూపాయల చెక్కు పంపిణి చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 13**

ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యం బారిన పడిన పేదలకు ప్రభుత్వం తరుపున చేయూతనివ్వడం జరుగుతుందని.ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శనివారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీ లో 135 మంది లబ్ధిదారులకు 28 లక్షల 29 వేల 600 రూపాయలను చెక్కుల రూపంలో అందించిన సందర్భంగా అయన మాట్లాడారు.రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలను అదుకోవడానికి తన క్యాంప్ కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి త్వరితగతిన చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు గతం లో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గం లో వేలాది మంది లబ్ధిదారులకు రెండున్నర సంవత్సరాల్లో కొట్లాది రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అయన ధన్యవాదములు తెలిపారు.. విద్య, వైద్యం సాగు నీరు అందించడమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నాని చెప్పారు. అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమలకు పెద్ద మొత్తం లో నిధులు తేవడం జరిగిందన్నారు..కార్యక్రమం లో సీనియర్ నాయకులు, సర్పంచ్ లు, బిజెపి నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..



## మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 13(ప్రజాతీర్పు ):**

జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసిస్వాగతం పలికారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

## పి. నర్సారెడ్డి ప్రజాసేవ చిరస్మరణీయం- మంత్రి జూపల్లి

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు
- నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం
- అభివృద్ధి, ప్రజాసేవలకే ఆయన జీవితాన్ని అంకితం చేశారు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్, 13 (ప్రజాతీర్పు ):**



ప్రజాసేవను జీవిత ధ్యేయంగా చేసుకుని నిస్వార్థంగా పనిచేసిన మహానేత పొద్దుటూరి నర్సారెడ్డి (నర్సన్నబాపు) సేవలు చిరస్మరణీయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పి. నర్సారెడ్డి విగ్రహానికి శనివారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా నర్సారెడ్డి అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు.స్వర్ణ ప్రాజెక్టు, దోనిగాం ప్రాజెక్టు, నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉట్నూర్ ఐటీడీఏ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన కృషి చేశారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవించిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అనంతరం డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన నీరటి వేణు కుటుంబ సభ్యులను పరామర్శించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు

**దుగ్గొండి, జూన్ 13, ప్రజా తీర్పు ప్రతినిధి:**

దుగ్గొండి మండల కేంద్రంలోని రాకంపల్లి గ్రామంలో ఆర్టీసీ డ్రైవర్ నీరటి వేణు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను వారి భార్య పిల్లలను తండ్రి సాంబయ్య సోదరుడు ఫోటోగ్రాఫ్ నీరటి మురళి నీ పరామర్శించి ఓదార్చి అతి చిన్న వయసులో వేణు ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం ఆర్టీసీ డ్రైవర్లకు తీరని లోటు అని చెప్పుకోవచ్చు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ధైర్యాన్ని అందించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు జన్ను శ్రీనివాస్ బాబు ఒలిగే నర్సింగరావు మంద అశోక్ సహోదరులు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో ఎల్‌వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్ 13(ప్రజాతీర్పు ):**

ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్మల్ పట్టణంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ -- కూచాడి సత్యమ్మ ప్రకాశ్‌రావు కంటి పరీక్ష కేంద్రాన్ని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నిర్మల్‌లోనే కంటి పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రారంభ దశలోనే కంటి సంబంధిత సమస్యలను గుర్తించి తగిన వైద్యం పొందవచ్చని తెలిపారు.క్లిష్టతరమైన నేత్ర సమస్యలు ఉన్నవారు హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి నిపుణుల సేవలను పొందేలా ఈ కేంద్రం వారధిగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- కలెక్టర్ సత్య శారద
- లీడ్ సేవలకు గుర్తింపు – రవికుమార్, శోభారాణి దంపతులకు ఘన సన్మానం

**నర్సంపేట జూన్ 13 ప్రజా తీర్పు**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమంలో భాగంగా, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక సేవా రంగాల్లో రెండు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న లీడ్ సంస్థ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులను జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా అటవీ శాఖ అధికారిణి బోగ నిఖిత, అడిషనల్ కలెక్టర్ గణేష్, నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నరేష్ తదితర అధికారులు శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వాతావరణాన్ని అందించాలంటే చెట్ల సంరక్షణ, మొక్కల పెంపకం, సహజ వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమాజంలో పర్యావరణ చైతన్యం పెంపొందించడంలో లీడ్ సంస్థ చేస్తున్న కృషి ఆదర్శనీయమని ఆమె ప్రశంసించారు. రెండు దశాబ్దాలుగా విద్య, గ్రంథాలయ ఉద్యమం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్య కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న లీడ్ సేవలను అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. సమాజాభివృద్ధికి సంస్థ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లీడ్ ఆధ్వర్యంలో రూపొందించిన పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేసే పోస్టర్లను జిల్లా అధికారులు ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సామాజిక కార్యకర్తలు, లీడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం భవిష్యత్ తరాలను రక్షిద్దాం

**నర్సంపేట జూన్ 13 ప్రజా తీర్పు**

ప్రజా – పాలన ప్రగతి – ప్రణాళిక ముగింపు సమావేశంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యం లోలి పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ నియంత్రణ కొరకు కృషి చేస్తున్న ఎర్రబోయిన రాజశేఖర్ ను కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా అటవీశాఖ అధికారి నికిత, అడిషనల్ కలెక్టర్వై.వి గణేష్ లులి అభినందించి సన్మానించారు. అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వాతావరణం లో. మార్పులు సంభవించి అధిక ఉష్ణోగ్రతలు నమోదు. అవుతున్న తరుణంలోమానవ మనుగడ రక్షణ కొరకు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. డిఫ్ఓ నిఖిత మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ మాట్లాడుతూ, మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని పరిరక్షించాలన్నారు.కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో అభివృద్ధికి ఉద్యోగులందరూ సహకరించాలి

**నర్సంపేట, జూన్ 13, ప్రజా తీర్పు ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ సరస్వతి డిపో ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నర్సంపేట డిపో అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం మరియు డిపో ఆదాయాన్ని పెంపొందించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. డిపో పురోగతికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉద్యోగులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ అమృత పాల్గొనగా, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉత్సాహంగా “మన బడి - మన బాధ్యత” కార్యక్రమం

### బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి

**జమ్మికుంట జూన్ 13 ప్రజాతీర్పు**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సేవా సుపరిపాలన పూర్తి అయిన సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “మన బడి -- మన బాధ్యత” కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులు పాఠశాల యొక్క ప్రాంగణం పరిశుభ్ర శుభ్రపరచడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని నాయకులుకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే, గత విద్యా సంవత్సరంలో నిర్వహించినట్లుగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్లమెంట్ మొత్తం ఒకే రోజు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవా భావం సుపరిపాలన స్ఫూర్తితో సమాజ హిత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాసరెడ్డి, బండి సాంబరాజు, బచ్చల రాజమహేందర్, కంచం రాజయ్య ,మట్ట అరవింద్ రెడ్డి, మాడిజోడి రవి, సామాను రామారావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ 12 సంవత్సరాల పరిపాలనపై సమ్మేళనం

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 13**

గత పన్నెండేళ్ల సుదీర్ఘ పాలనలో ఎక్కడా చిన్న మచ్చ కూడా లేకుండా, యావత్ భారత జాతి గర్వంతో తలెత్తుకునేలా చేసిన మహానాయకుడని నరేంద్ర మోదీ,బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామ రావు పటేల్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కొనియాడారు.శనివారం కడెం మండలంలోని కొండుకూరు ఎస్ కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మోదీ గారి 12 పాలనపై నిర్మల్ జిల్లా ప్రతినిధుల సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై, మాట్లాడారు.సాధారణంగా ఏ నాయకుడికైనా,ఏ ప్రభుత్వానికైనా రెండు మూడేళ్లకే ప్రజల్లో వ్యతిరేకత రావడం మనం చూస్తుంటాం. కానీ ఒక నిఖార్సైన, స్థిరమైన, ప్రజానుకూల ప్రభుత్వాన్ని అందిస్తూ.అత్యధిక కాలం ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నంబర్ వన్ ప్రధానిగా ఆయన చరిత్ర సృష్టించారు.పరిపాలన అంటే కేవలం అభివృద్ధి, బడ్జెట్లు, అప్పులు, లెక్కలు మాత్రమే కాదు... భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ప్రజల విశ్వాసాలను ప్రపంచ నలుమూలలా సగర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు మన మోదీ గారు.దశాబ్దాల కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలను బద్దలుకొట్టి, 140 కోట్ల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక నాయకుడు ప్రధాని మోదీ,చాయ్ వాలా' స్థాయి నుంచి దేశాన్ని శాసించే స్థాయికి ఎదిగి 12 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవ పూర్తిచేసుకున్న ఆ కర్మయోగికి.. 2029లో నాలుగోసారి అధికార పీఠం దక్కడం తథ్యం. భారతదేశ చరిత్రలో తొలిసారిగా ఒక కాంగ్రెసేతర ప్రధాని 12 ఏళ్ల పాటు దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అత్యంత



సమర్థవంతమైన, నీతివంతమైనపాలనను అందిస్తున్నారు. ఆయనే మన శ్రీ నరేంద్ర మోదీ దశాబ్దాలుగా దేశాన్ని పట్టి పీడిస్తున్న ఎన్నో సమస్యలకు ఆయన తన పాలనలో శాశ్వతపరిష్కారం,చూపారు. ఆర్టికల్ 370 రద్దు, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం, అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం, ముస్లిం మహిళలకు విముక్తి కల్పించే ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ గతిని మార్చారు. తానుప్రధాన మంత్రినికాదు, ఒక ప్రధాన సేవకుడిని, అని చెప్పడమే కాదు, చేతల్లో నిరూపించిన గొప్ప నాయకుడు ఆయన. ఆదివారం, పండగ, పుట్టినరోజు అని ఏమాత్రం తేడా లేకుండా గడిచిన 12 ఏళ్లలో ఆయన తన కోసం ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు. అనారోగ్యం పాలైనా,చివరకు కన్నతల్లి దూరమైన తీవ్రవిషాదంలోనూ ఆయన ఏమాత్రం వెనక్కి తగ్గలేదు.ఆరోజు కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని తన జీవితాన్ని దేశ సేవకే అంకితం చేసిన నిస్వార్థ నాయకుడు మోదీ గారు.ప్రతిపక్షాలు ఆయనపై ఎన్నెన్నో విమర్శలు చేయొచ్చు.కానీగడిచిన పన్నెండేళ్ల మోదీ,పాలనలో ఆయనపై గానీ, కేంద్ర మంత్రులపై గానీ ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూడా లేకపోవడమే ఈ ప్రభుత్వ నిజాయితీకి, చిత్తశుద్ధికి అతిపెద్ద నిదర్శనం.ఇది మన దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావులరాంనాథ్,ఆకులశ్రీనివాస్,రాజయాదవ్,యాతాళంచి న్నరెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యం చంద్రకాంత్, బుర్ర రమేష్, శారద,అంకం మహేందర్, నల్లా రమేష్, తాడేవర్ సాయినాథ్, జిల్లా లోని మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి పోలీస్ స్టేషన్, తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 13.**



జిల్లాలో పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ధర్మపురి పోలీస్ స్టేషన్‌తో పాటు ధర్మపురి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని , సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,పరిశీలించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సి.ఐ కి సూచించారు.కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామశీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి,ప్రజలతో మమేకమై శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సమయంలో తప్పనిసరిగా లాఠీ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐలు మహేష్, రవీందర్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి గారికి ఘన స్వాగతం..

### రాయపట్నం వద్ద స్వాగతం పలికిన మంత్రి అడ్లూరి..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 13**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా ధర్మపురి మండలం రాయపట్నం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంత్రి గారి వెంట పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు ధర్మపురి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్రమశిక్షణ, ఆత్మ రక్షణకు కుంగ్‌ఫూ దోహదపడుతుంది

- వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 13:**

కుంగ్ ఫూ తో క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని, ఆత్మరక్షణకు కుంగ్ ఫూ ఎంతగానో దోహదపడుతుందని వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో 35 రోజుల ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణ పూర్తి చేసుకుని దాదాపు 25 మంది విద్యార్థులు బెల్ట్ పోటీలలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శనివారం వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్,జెఎంఆర్ ట్రస్ట్ అధినేత, సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి లు బెల్టులు, సర్టిపికేట్ లను అందజేశారు. అనంతరం కుంగ్ ఫూ కరాటే గ్రాండ్ మాస్టర్ రాజమల్లు మాట్లాడుతూ ఈ 35 రోజుల శిక్షణని మరిచిపోకుండా నిరంతరం ప్రాక్టీస్ చెయ్యాలని, కుంగ్ ఫూ కూడా క్రమశిక్షణలో భాగమేనని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ మాస్టర్ రమేష్, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, నాయకులు గోపాల్ రావు, సంతోష్, రాజేశం, మల్లికార్జున్, లక్ష్మన్, రాజేందర్, మురళి, విద్యార్థుల తల్లిదండ్రులు, పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే సమ్మె విజయం

- యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్),జూన్ 13:**

మార్బుల్,టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ కార్యక్రమం 5వ రోజుకు చేరుకుంది.జూన్10న ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగనున్న ఈ బంద్‌ను యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి నేతృత్వంలో అత్యంత ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం శాంతినగర్,బంధంపల్లి,గొల్లపల్లి, రాఘవాపూర్,గౌరెడ్డిపేట,ముత్తారం,హనుమంతునిపేట,చీకురాయి గ్రామాల్లో పర్యటించిన రవి,బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్‌ను విజయవంతం చేస్తున్న మేస్త్రీలందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రాబోయే మరో ఆరు రోజుల పాటు అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల్, మధు, రవీందర్ రావు,శంకర్, రమేష్, మనీష్, లోకేష్, రాజేష్‌లతో పాటు ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిలో "పెళ్లి సందడి" వేడుక

- ఉపాధి పనిస్థలమే కళ్యాణ మండపంగా మారిన వినూత్న వేడుక
- ప్రకృతి పూలతో దండలు.. అడవి పండ్ల గింజలే తలంబ్రాలు.. సందడిగా వివాహ వేడుకలు
- పారా, పలుగు, మట్టి తట్టల శబ్దాలే మంగళ వాయిద్యాలుగా మారిన ప్రత్యేక కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 13,(ప్రజా తీర్పు )**



ఉపాధి హామీ పనుల్లో నిత్యం శ్రమించే కూలీలు తమ సహచర దంపతుల వివాహ దినోత్సవాన్ని అత్యంత వినూత్నంగా, ప్రేమ ఆప్యాయతతో నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని హైస్కూల్ సమీప పెద్ద చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు, ఆకుల శ్రీను--దుర్గ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. పని ప్రదేశాన్నే కళ్యాణ మండపంగా మార్చిన కూలీలు, వివాహ పురోహితులు, బంధువులు, అతిథులు, స్నేహితుల పాత్రలు పోషిస్తూ వేడుకను సందడిగా నిర్వహించారు. వరుడు, వధువుల పక్షంగా రెండు కుటుంబలగా ఉపాధి హామీ కూలీలు విడిపోయి సంప్రదాయ వివాహ వేడుకలను గుర్తు చేసేలా కార్యక్రమాలను చేపట్టారు. ప్రకృతి మధ్యలో లభించిన రంగురంగుల పూలతో పెళ్లి దండలు తయారు చేయగా, అడవుల్లో లభించిన వివిధ రకాల పండ్ల గింజలు రకరకాల ఆకులు, పువ్వులను తలంబ్రాలుగా, పచ్చ గడ్డి పరకాలను తాళి బొట్టుగా ఉపయోగించి ప్రత్యేకత చాటారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనుల్లో వినియోగించే పారా, పలుగు, మట్టి తట్టలను మంగళ వాయిద్యాలుగా మార్చి వాటి శబ్దాలతో పెళ్లి వాతావరణాన్ని సృష్టించారు. కూలీలంతా పాటలు పాడుతూ, నవ్వులు పంచుకుంటూ దంపతులను ఆశీర్వదించారు. కొద్దిసేపు పనిభారాన్ని మరిచి ఆనందోత్సాహాల మధ్య వేడుకలో పాల్గొన్నారు. సాధారణంగా కష్టనష్టాలతో సాగే ఉపాధి హామీ పనుల్లోనూ ఆనందాన్ని వెతుక్కుంటూ, పరస్పర అనుబంధాలను బలోపేతం చేసుకుంటూ కూలీలు నిర్వహించిన ఈ కార్యక్రమం అక్కడున్న వారిని విశేషంగా ఆకట్టుకుంది. ప్రకృతి ఒడిలో, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నిర్వహించిన ఈ పెళ్లి సందడి వేడుక ఉపాధి కూలీల ఐక్యతకు, స్నేహబంధానికి, మానవీయ విలువలకు ప్రతీకగా నిలిచింది. స్థానికులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ కూలీల సృజనాత్మకతను కొనియాడారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లపై పోలీసుల ఉక్కుపాదం

- విలాసాగర్ గ్రామంలో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.
- సిబ్బందిని అభినందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్.

**జమ్మికుంట జూన్ 13 ప్రజాతీర్పు**



జమ్మికుంట మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా దారులపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. శని వారం జమ్మికుంట మం డలం విలాసాగర్ గ్రామంలో నిబం ధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. విలాసాగర్ పరిసర ప్రాంతాల నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి గ్రామంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుక లోడుతో వెళ్తున్న మూడు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. వాటికి సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మూడు వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని, స్వయంగా ట్రాక్టర్లను నడుపుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వాహనాలను సీజ్ చేసి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక, ఇతర మైనింగ్ రవాణాకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వాహనాలను సీజ్ చేస్తామని సిఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.



## ఎల్లయ్యగూడెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్

- గ్రామ సర్పంచ్. జినుకల కనకమల్లు

**చెన్నరావుపేట, జూన్13, ప్రజా తీర్పు ప్రతినిధి:**

చెన్నారావుపేటమండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో సైట్ డ్రైనేజీ పనులను గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ అహర్నిశలు కృషి చేస్తూగతకొన్నిసంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న చెత్తాచెదారంతో డ్రైనేజీ మోరి నిండిపోవడంతో జెసిపి సహాయంతో చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డూరి మార్కండేయ మధ్యపోయిన వీరస్వామి. ఎదురుబోయిన లక్ష్మణ్ రాయపూరి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.




## మాదక ద్రవ్యాల నిర్మూలనకు డాక్టర్ల కృషి...అభినందనీయం

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 13.**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26, 2026న నిర్వహించనున్న "యాంటీ డ్రగ్ 3కే రన్" కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించేందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. "రన్ స్ట్రాంగ్ -- లివ్ ఫ్రీ, సే నో టు డ్రగ్స్" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ పాత బస్టాండ్ దగ్గర లోని శ్రీ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుంది. విద్యార్థులు, యువత, వైద్యులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు.. డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సంకల్పిద్దామని వారు పిలుపునిచ్చింది. ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వద్లూరి శ్రవణ్ కుమార్, డాక్టర్ బండెల విజయ్ , డాక్టర్ ఇనుగురతి రాజశేఖర్ పాల్గొన్నారు





## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు

**రామడుగు, జూన్ 13 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ పిలుపు మేరకు జూన్ 2 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనలతో రామడుగు మండలంలో మన బడి మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉదయం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాఠశాల గదులు, బెంచీలు, కుర్చీలు, వరండాలు, పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. చెత్తాచెదారం తొలగించి, కలుపు మొక్కలు తీసివేసి పరిశుభ్ర వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, వివిధ కారణాలతో బడికి దూరమైన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు పంపించేలా కృషి చేయాలని నాయకులు తెలిపారు. అదేవిధంగా రంగసాయిపల్లి, రుద్రారం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా బీజేపీ నాయకులు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలను చీపుర్లతో శుభ్రం చేసి, నీటితో కడిగి, వరండాలు మరియు పరిసర ప్రాంతాల్లోని చెత్తను తొలగించి పరిశుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల నాయకులు వెలుముల రమేష్, జాతరగొండ ఐలయ్య, ఉప్పు రవీందర్, మీసాల సునీల్, వార్డు సభ్యులు జిల్లెల్ల సురేష్, కంకణాల ఆనందం, చింతల తిరుపతి, అంబటి వినోద్, బూత్ కమిటీ అధ్యక్షులు బొల్లం రమేష్, గాండ్ల సాయికుమార్, రంగసాయిపల్లి, రుద్రారం కార్యక్రమాల్లో శక్తి కేంద్రం ఇంచార్జ్, మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు కట్ట రవీందర్, మండల నాయకులు మునిగంటి శ్రీనివాసచారి, బూత్ అధ్యక్షులు మండల శేఖర్, లింగంపల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్ చారి, యామ కొమురయ్య, ప్రధాన కార్యదర్శులు కట్ట పురుషోత్తమ చారి, పచ్చునూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గొల్ల ప్రభు యాదవ్‌కు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష బాధ్యతలు

**(వంజరపు ఎల్లంప్రజా తీర్పు ప్రతినిధి ,మాసాయిపేట) జూన్ 13**

హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో గొల్ల ప్రభు బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి బీసీ ఉద్యమ ప్రముఖులు, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి నాయకులు ఆర్ కృష్ణయ్య హాజరై అభినందనలు తెలిపారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గొల్ల ప్రభును నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గొల్ల ప్రభు మాట్లాడుతూ బీసీల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సామాజిక అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, జాతీయ బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్. అరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు పి. మనోజ్ కుమార్ గౌడ్, బీసీ జాతీయ యువజన అధ్యక్షులు టి. కిషోర్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రమేష్ కుమార్ యాదవ్, బీసీ కన్వీనర్ లలితా యాదవ్, బీసీ జాయింట్ యాక్షన్ కన్వీనర్ మేకల రాములు యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సన్న సన్నిధిలో దేవాదాయ, ధర్మాదాయ కమీషనర్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 13.**



శ్రీ ధర్మపురి లక్ష్మీ నర్సింహాస్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ ఎం. హన్మంతరావు దర్శించుకున్నారు, కమీషనర్ ను ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈ ఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమీషనర్ కు వేద పండితుల ఆశీర్వాదం అందించి పట్టు వస్త్రాలు కప్పి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్ర పటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితుడు నంబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ రామాలయంలో దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్ట్

**సారంగాపూర్ జూన్13 (ప్రజా తీర్పు )**



రామాలయం గుడిలో గల 15 తులాల రెండు వెండి కిరీటాలు దొంగతనం జరుగగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సారంగాపూర్ గ్రామానికి చెందిన తునికి గంగా చారి అను వ్యక్తి ని అదుపులోకి తీసుకోని విచారించగా విచారణలో భాగంగా అతడు తాను మద్యం తాగుడుకు బానిసై తాగడానికి డబ్బులు లేకపోవడం తో దొంగతనం చేయాలని నిర్ణహించుకొని రామాలయం గుడిలో గల వెంకటేశ్వర స్వామి కి సంబందించిన రెండు వెండి కిరిటాలను దొంగతనం చేసినానని ఒప్పుకొని అట్టి రెండు వెండి కిరీటాలను జగిత్యాలలోని కట్టా లక్ష్మణ చారి అను వ్యక్తి వద్ద వాటిని ముక్కలుగా కట్ చేసి జగిత్యాల లోని పుదలే గణేష్ అనునతని వద్ద వాటిని కరిగించి అందులో నుండి 2 తులాల వెండిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో మద్యం తాగి జల్సాలు చేసినాని ఒప్పుకోగా గంగాచారి వద్ద నుండి 13 తులాల వెండిని స్వాధీనం చేసుకొని అతనికి సహాయం చేసి కిరిటాలను కట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేయనైనది అని ,ఎవరైనా దొంగతనం చేసిన లేక వాటిని దొంగతనానికి గురైన వాటిని కొన్న వారి పైన కూడా చట్ట రిత్యా చర్యలు తీసుకోబడును అని,మరియు దేవాలయాల్లో,ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సారంగాపూర్ ఎస్.ఐ. పి.గీత గారు తెలిపినారు.

# ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంది

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 13**



ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా లోని దండేపల్లి మండలం గూడెం లో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులను రాష్ట్ర ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, భూపాలపల్లి, రామగుండం నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ ఠాకూర్, మంచిర్యాల, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు ధర్ని మధుకర్, మహంకాళి స్వామి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి 2 వేల 216 కోట్ల రూపాయలతో చర్యలు తీసుకుంటున్నామని, సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, రాబోవు గోదావరి పుష్కరాలలో పుష్కర ఘాట్ల నిర్మాణం, అవసరమైన వసతుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. బాసర నుండి భద్రాచలం వరకు 802 కోట్ల రూపాయలతో ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు 70 కోట్ల రూపాయల నిధులతో గూడెం దేవాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని, పిప్రి వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి 37 రోజుల వ్యవధిలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక క్షేత్రాల పునరుద్ధరణకు భారీగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా గూడెం గుట్ట పరిధిలో 74 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్యం, వ్యవసాయ, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధిలో నియోజకవర్గ శాసనసభ్యులు కృషి అభినందనీయమని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్తులో ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ఐ. టి. శాఖ మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రాబోవు గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలో ఏ ఒక్క పంట ఎండిపోలేదని, ప్రకృతితో కలిసి జీవిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. అనంతరం పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9 కోట్ల 70 లక్షల రూపాయల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ సంఘ భవనాల నిర్మాణం, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 2 కోట్ల 30 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో సి.సి. రోడ్డు పనులు, 2 కోట్ల రూపాయలతో మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పరిధిలో 58 ఓట్ల రూపాయల అంచనా నిధులతో ఆలయ పున: నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలలోని మోదెల, ద్వారక, గుడి రేవు గ్రామాల సమీపంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎడమవైపున 74 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా నిధులతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాఘవేంద్ర కాలనీలో విద్యుత్ స్తంభం కూలి విద్యుత్ సరఫరా నిలిచివేత

**శేరిలింగంపల్లి, కొండాపూర్, జూన్ 13 (ప్రజాతీర్పు)**

రాఘవేంద్ర కాలనీలో రాఘవేంద్ర స్వామి దేవాలయం సమీపంలో నిన్న రాత్రి అనుకోని ఘటన చోటుచేసుకుంది. ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోవడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఈ ఘటనతో కాలనీవాసులు రాత్రంతా చీకటిలో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ స్తంభం కూలిపోవడంతో సంబంధిత విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో కాలనీలోని వందలాది కుటుంబాలు విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వేసవి వేడి, తాగునీటి సమస్యలు, మొబైల్ ఫోన్ల ఛార్జింగ్ వంటి రోజువారీ అవసరాలు కూడా ప్రభావితమయ్యాయి. రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో భద్రతాపరమైన ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాలనీలోని ప్రజలు ఈ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, "నిన్న రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి" అని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి విద్యుత్ శాఖ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు సంబంధిత అధికారులు పరిస్థితిని పర్యవేక్షించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

బాధితులకు భరోసా, భద్రత కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 13**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి తో కలిసి ఈరోజు జిల్లా పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతిభద్రతలు, కేసుల దర్యాప్తు పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. గత నెలలో నమోదైన కేసుల పూర్వాపరాలను నిశితంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు తక్షణ భరోసా, రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని ఎస్పీ గారు స్పష్టం చేశారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల పై పటిష్ట నిఘా ఉంచి నివారించాలని ఆదేశించారు. బాధితుల ఇంటి వద్ద నుండి కేసు నమోదు చేసే విషయంలో అలసత్వం వహించకూడదని డోర్ స్టెప్ ఎఫ్ఐఆర్ పటిష్టంగా అమలుచేయాలని సూచించారు. కేసుల ఛేదనలో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలతో పని చేయాలి, సాక్ష్యాధారాలను పక్కాగా నమోదు చేయాలి అన్నారు. సాక్షులను చైతన్య పరిచి, నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా కోర్టు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. ప్రజలు, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి, కేసుల సంఖ్యను తగ్గించేలా పనిచేయాలి. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో భద్రతా వలయాలు ఏర్పాటు చేయాలి. నేరాలు జరిగినప్పుడు పక్కా ఆధారాలు లభించేలా సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలి. స్థానిక ప్రజలు, వ్యాపారులు తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు, మహిళల భద్రత వంటి ముఖ్యాంశాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవి, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, జ× లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివ శంకర్, చరమందరాజు, రామకృష్ణ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఏసీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముదురుతున్న అయోధ్య నిధుల వివాదం

- సీబీఐ, ఈడీతో దర్యాప్తు జరిపించాలి
- ప్రధాని మోదీకి బీజేపీ నేతల లేఖలు



అయోధ్యలోని రామ మందిరానికి అందిన విరాళాలు దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఆరోపణలు సంఘ్ పరివార్‌లో ఆందోళనలు పెంచుతున్నాయి. ఆలయ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ట్రస్ట్ ఈ వ్యవహారాన్ని పారదర్శకంగా నిర్వహించకపోవడం వల్ల అనుమానాలు, ఊహాగానాలు మరింత బలపడ్డాయి. అధికారి బీజేపీకి చెందిన కనీసం ఇద్దరు వ్యక్తులు ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ జోక్యాన్ని కోరగా ఆలయంతో సంబంధం ఉన్న ఒక ప్రముఖ హిందూ మత గురువు మాత్రం ఆరోపణలపై విచారణ జరుపుతున్నట్లు చెబుతున్న ట్రస్ట్ సభ్యుల చిత్తశుద్ధినే ప్రశ్నించారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసిన తర్వాత జూన్ 7న ఈ వివాదం చెలరేగింది. దీనికి స్పందనగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తన ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ద్వారా ఒక వివరణను మాత్రమే విడుదల చేసింది. విశ్వ హిందూ పరిషత్ సీనియర్ నాయకుడైన రాయ్ మాట్లాడుతూ ట్రస్ట్ తన కార్యకలాపాలకు సంబంధించి ఎప్పటికప్పుడు అంతర్గత ఆడిట్‌లు నిర్వహిస్తుందని, ప్రస్తుతం అటువంటి ప్రక్రియే కొనసాగుతున్నదని తెలిపారు. అయితే ఇప్పటివరకు గణనీయమైనదేదీ వెలుగులోకి రాలేదని ఆయన పేర్కొన్నారు.అయితే ఈ వివరణ ప్రతిపక్షాలను కాని, కాషాయ శిబిరం సభ్యులను కాని సంతృప్తిపరచడంలో విఫలమైంది. అయోధ్యకు చెందిన దంత వైద్యుడు, బీజేపీ నాయకుడు రజనీష్ సింగ్ సీబీఐ లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వంటి స్వతంత్ర సంస్థతో ఈ విషయమై దర్యాప్తు జరపాలని కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాశారు. ట్రస్ట్ బ్యాంకు ఖాతాలో విరాళాల సేకరణ, లెక్కింపు, రవాణా, జమ చేసే మొత్తం ప్రక్రియపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కూడా సింగ్ డిమాండ్ చేశారు. ట్రస్ట్ మౌనం ఏదో ఒక రకమైన అక్రమం జరిగిందనే అనుమానాలను రేకెత్తిస్తున్నది. దీనిపై విచారణ జరగాలి అని ఆయన అన్నారు. ఆరోపణల విషయంలో మొదట్లో తనకు స్పష్టత లేనప్పటికీ ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ వారసుడైన కమల్ నయన్ దాస్ బహిరంగ ప్రకటన చేసిన తర్వాత తన సందేహం బలపడిందని సింగ్ పేర్కొన్నారు. ఈ వ్యమహారంపై విచారణ జరగాలని తాను కోరుకుంటున్నట్లు బుధవారం(జూన్ 10) నయన్ దాస్ స్థానిక మీడియాతో చెప్పారు. అదే సమయంలో విచారణ చేపడుతున్న ట్రస్టు సభ్యులపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా, బీజేపీ సభ్యుడు, అలహాబాద్ హైకోర్టు న్యాయవాది మురలీధర్ సింగ్ కూడా మోదీకి లేఖ రాస్తూ విరాళాల దుర్వినియోగం, అపహరణ ఆరోపణలపై ఉన్నత స్థాయి కేంద్ర సంస్థతో నిష్పక్షిక విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) చేత ఆడిట్ నిర్వహించాలని కూడా ఆయన కోరారు.

### సిట్ ఏర్పాటు చేసిన యూపీ ప్రభుత్వం

అయోధ్యలోని రామ మందిర ట్రస్టుకు చెందిన విరాళాలు, ఆర్థిక అవకతవకలపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు చేసేందుకు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం శనివారం ముగ్గురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించింది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అభ్యర్థనను పరిగణనలోనికి తీసుకొని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశం మేరకు సిట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సిట్ సభ్యులుగా లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్, ఐజీ కిరణ్ ఎస్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి నీల్ రతన్ ఉంటారు. ఈ ఆరోపణలపై శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి సంపత్ రాయ్ మాట్లాడుతూ, అంతర్గత తనిఖీలు(ఆడిట్స్) జరుగుతున్నాయని వెల్లడించారు. ఆ ఆరోపణలకు మద్దతుగా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు లభించలేదని తెలిపారు.

# గార్లలో టి.యు. డబ్ల్యూ.జే. (ఐ.జే.యు) సభ్యత్వ నమోదు కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్ష & కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్. గాడిపల్లి శ్రీహరి.



**(పగడాల రామారావు ప్రజా తీర్పు మండల ప్రతినిధి) జూన్ 13**

గార్ల. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టి.యు.డబ్ల్యూ.జే ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం స్థానికమండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలోని వర్ధక సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్ గాడిపల్లి శ్రీహరి హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జర్నలిస్టులు పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని నమోదు చేసుకుని మండలంలో టి.యు.డబ్ల్యు జే (ఐ.జే.యు) క్లీన్ స్వీప్ చేసింది ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి టీయూడబ్ల్యూజేయూ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించి పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల ప్రధాన కార్యదర్శి రూపన్ శంకర్ యూనియన్ జిల్లా నాయకులు షేక్ బుడాన్ రావూరి ప్రశాంత్ ,మండల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, మండల జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 13**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో నా–3 క్వార్టర్ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్యఅతిథిలుగా పాల్గొని బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు సార్ కార్యక్రమాలపైన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు, ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్న ప్రతీ కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని, రానున్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా ఈసారి బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొత్తం డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న సందర్భంగా ఆయా బూత్ ఇంచార్జిలు సభ్యత్వాలను పకడ్బందీగా నిర్వహించాలని, అలాగే ప్రభుత్వ కార్యక్రమమైన సార్ కార్యక్రమంలో కూడా బి ఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఎ లు అప్రమత్తంగా ఉంటూ అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, నూనెటి సత్యనారాయణ,మరియు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడి మృతి

### కళ్ల దానం చేసి ఆదర్శంగా నిలిచిన రమేష్

**హుస్నాబాద్ జూన్ 13 ప్రజాతీర్పు**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామానికి చెందిన బోయిని రమేష్ (35) గుండెపోటుతో మృతి చెందారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం...శనివారం ఉదయం బోయిని రమేష్ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై కన్నుమూశారని తెలిపారు. రమేష్ ఓ ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మరణానంతరం ఆయన కళ్లను దానం చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా రమేష్ కళ్ల దానం చేయడం పలువురి ప్రశంసలు అందుకుంటూ, సమాజానికి ఆదర్శంగా నిలిచిందని గ్రామస్థులు పేర్కొన్నారు. రమేష్ మృతితో పోతారం (ఎస్) గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.. సిఐటియు డిమాండ్

**మంథని, జూన్-13(ప్రజాతీర్పు)**

మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూపాయలు 26 వేలుగా అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యావసర సరుకుల ధరలను అదుపు లేకుండా పెంచడం వల్ల కార్మిక కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ఈ నెలలో నిర్వహించనున్న దేశవ్యాప్త ఉద్యమాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, రాజేష్, పోచమ్మ, సుక్కమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం నిందితున్ని కఠినంగా శిక్షించాలి

### కొండు బానేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం,

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 13**



ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన అత్యంత హేయమైనదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, సమాజంలో రోజురోజుకు మైనర్ బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోవడం ఆందోళనకరమని, నిరుపేద రజక కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై అమానుషంగా ప్రవర్తించడం నరరూప రాక్షసత్వమేనని, ఇటువంటి కామాంధులను సమాజంలో తిరిగే అర్హత లేదని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి ఉరిశిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే 50 లక్షల ఎక్స్గ్రేషియా తో పాటు ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లా స్థలం కేటాయించి ఆదుకోవాలని, నిందితుడి వెనక ఎంతటి వారు ఉన్న వదలకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కార్మిక సంక్షేమంలో రాజీపడేది లేదు

- పజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటాం... కాపాడుకుంటాం...
- సింగరేణి సంస్థ – తెలంగాణ ప్రజల ఆస్తి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క



**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 13**

సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో వైద్య పరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి, భూపాలపల్లి, వైరా నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, సత్యనారాయణ, మలోత్ రాందాస్ నాయక్, సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని, సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి అని, ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ కొరకు 70 కోట్ల రూపాయలు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు 74 కోట్ల 40 లక్షల రూపాయలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. వైద్యపరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన 335 మంది అర్హత గల అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో మరింత మంది అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుకుందాం అని, తెలంగాణ ఆస్తిగా తీర్చిదిద్దుదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల బీమా అందించడం జరుగుతుందని, 30 వేల మంది ఒప్పంద/పొరుగు సేవల సిబ్బందికి బోనస్ అందించామని తెలిపారు. కోల్ బ్లాక్స్ లలో పూర్తి నిఘా వ్యవస్థ మధ్యలో పని జరుగుతుందని, తెలంగాణ వనరులను కాపాడతామని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలోని శాసనసభ్యులతో మాట్లాడి కార్మిక సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ఐ. టి. శాఖ మంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను, తెలంగాణ నల్ల బంగారం బొగ్గును కాపాడుకుందాం అని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ విషయంలో పారదర్శకంగా ముందుకు వెళదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల రూపాయలతో పాటు ఒప్పంద/పొరుగు సేవల సిబ్బందికి 40 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ లాభాలలో సింగరేణి కార్మికులతో పాటు ఒప్పంద కార్మికులకు లాభాల వాటా అందించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ నియామక పత్రాలు అందుకున్న 335 మందిలో 117 మంది మంచిర్యాల జిల్లాకు చెందిన వారు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. సింగరేణి సంస్థలో మారుపేరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఒక కమిటీని నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని, బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందని, పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికుల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. సింగరేణి ప్రాంతాలలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్నులు వెసలుబాటు కల్పించాలని, జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో గల శ్రీరాంపూర్ ప్రాంతంలో అర్హులకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ 1992లో సింగరేణి సంస్థను 450 కోట్ల రూపాయలకు బి ఐ ఎఫ్ ఆర్ క్రిందకు పంపించడాన్ని ఆనాడు గడ్డం వెంకటస్వామి అడ్డుకొని కాపాడారని గుర్తు చేశారు. కార్మికులకు సింగరేణి లాభాలలో వాటా ఇప్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్హులైన సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి సంస్థ అధికారులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.



## అధిక మాసం సందర్భంగా దుర్గాదేవాలయంలో సామూహిక లలితా సహస్రనామ పారాయణం

**కోరుట్ల ప్రజాతీర్పు జూన్ 13:**

అధిక మాసం (పురుషోత్తమ మాసం) పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ వద్ద గల శ్రీ దుర్గాదేవాలయంలో శనివారం సామూహిక లలితా సహస్రనామ పారాయణం, అమ్మవారికి అధిక వాయిన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.దేవాలయ ప్రధాన అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, వాయినాల సమర్పణ నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శీలం జయలక్ష్మి, గుర్రాల భారతి, గురుడు శ్రీవాణి, దగ్గుల పరమేశ్వరి, కొత్త శోభ, చింతకింది హారిక, గుడ్ల మాధవి, గుడ్ల సునీత, పిల్లమారి పద్మ, గంటేడి కవిత, కర్తను రమ్య, సునీత, కటుకం ఉమారాణి తదితరులు పాల్గొన్నారు. అధిక మాసంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించడంతో పాటు ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.



## రాబోయే ఐదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 13**

రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



## టీజీ లాసెట్‌లో రాష్ట్ర స్థాయి 20వ ర్యాంక్ సాధించిన భోస్లే లిప్సికకు అభినందనలు

### ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 13**

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల కార్యదర్శి, చింతలబోరి గ్రామ సర్పంచ్ భోస్లే పండిత్ పటేల్, కుమార్తె భోస్లే లిప్సిక తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టీజీ లా సెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 20వ ర్యాంక్, నిర్మల్ జిల్లాలో ప్రథమ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచింది.ఈ సందర్భంగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్,భోస్లే లిప్సికను అభినందించి,ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటడం జిల్లాకే గర్వకారణమనిపేర్కొన్నారు.అలాగే,కుమార్తె విజయానికి,తోడ్పాటునందించినతల్లిదండ్రులు భోస్లే పండిత్ పటేల్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.యువత లక్ష్యసాధన కోసం కృషి చేస్తే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఈ విజయం మరోసారి నిరూపించిందని ఆయన అన్నారు.

## నెలాఖరులో దేశవ్యాప్త ఉద్యమం

### కేంద్రానికి దీప్కే హెచ్చరిక




కొత్తగా ఏర్పాటైన కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) శనివారం అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించింది. నిరసనకు సారథ్యం వహించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ విద్యార్థుల ఆందోళనలను కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలోని లోపాలు, పెరుగుతున్న విద్యా ఒత్తిడి దేశవ్యాప్తంగా విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన అన్నారు. యువత ఏకమై తమ హక్కుల కోసం గళం విప్పాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ నిరసన కార్యక్రమం కట్టుదిట్టమైనభద్రతా ఏర్పాట్ల మధ్య జరిగింది. విద్యార్థులకు సంబంధించిన సమస్యలపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఈ నెల చివరలో దేశవ్యాప్త ఉద్యమంతో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని దీప్కే హెచ్చరించారు.

# వాహనదారులకు క్రమబద్ధమైన సౌకర్యం కల్పించడమే ట్రాఫిక్ పోలీసుల లక్ష్యం

- హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు
- హుస్నాబాద్ లో ఫ్లెక్సిబుల్ ట్రాఫిక్ డెలినేటర్ల ఏర్పాటు

**హుస్నాబాద్ జూన్ 13 ప్రజా తీర్పు**

వాహనదారులు క్రమబద్ధమైన మార్గంలో వెళ్లడానికి సౌకర్యం కల్పించడమే ట్రాఫిక్ పోలీసుల లక్ష్యమని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఫ్లెక్సిబుల్ ట్రాఫిక్ డెలినేటర్లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆఫీస్ రోడ్డులోని ఏసీపీ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి మూల మలుపు వద్ద నాగారం రోడ్డు వైపు, కరీంనగర్ రోడ్డు వైపు, ఆఫీస్ రోడ్డు వైపు, మల్లె చెట్టు చౌరస్తా నుండి గౌరవెల్లి రోడ్డు వైపు, అక్కన్నపేట చౌరస్తా నుండి నాగారం రోడ్డు వైపు, డిపో క్రాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ డెలినేటర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రహదారుల ఇరువైపులా ఉన్న నీటి గుంతలను మొరం మట్టితో నింపి చదును చేసి వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, వాహనాల రాకపోకలను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ డెలినేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ కేంద్రానికి ప్రతిరోజూ చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, వాహనదారులు వస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఫ్లెక్సిబుల్ ట్రాఫిక్ డెలినేటర్ల ఏర్పాటు ద్వారా వాహనదారులు తమ తమ మార్గంలో ప్రయాణించే అవకాశం కలుగుతుందని, రాంగ్ రూట్ డ్రైవింగ్, అనధికార యూ-టర్న్‌లు, ట్రాఫిక్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల క్రమబద్ధమైన రాకపోకలకు ఇవి దోహదపడతాయని అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రహదారులపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అధిక వేగంతో వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన ట్రాఫిక్ వ్యవస్థను నెలకొల్పగలమని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ ఏర్పాట్లలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు శేఖర్, సంపత్ పాల్గొన్నారు.



## ఆటో కార్మికుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించాలి... మహమ్మద్ హబీబ్ పాషా

**దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13**

ఆటో కార్మికుల సమస్యలపై బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామికి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బిఆర్‌టియు) జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా ఆధ్వర్యంలో పది డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాండూర్ మండల్ ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో కార్మికులు ఆటో భవన్ నిర్మాణం కోసం 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. వినతిపత్రంలో ప్రధానంగా 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూపాయలు 12,000 ఆర్థిక సాయం వెంటనే మంజూరు చేయాలని, ఆటో కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.20 లక్షల నష్టపరిహారం అందించాలని, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికుల సమస్యలను రానున్న వర్షాకాల శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి, ఆర్థిక మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం శ్రీనివాస్, అధికార ప్రతినిధి వేల్పుల శంకర్, పిల్లి ఆనంద్, తాండూర్ ఆటో కార్మికులు, బెల్లంపల్లి ఆటో కార్మికులు పాల్గొన్నారు.



## జనావాసాల మధ్య కోళ్ల ఫారం.. దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు

**మంథని, జూన్-13(ప్రజాతీర్పు)**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి ఐదవ వార్డులో దళిత జనావాసాల మధ్య నిర్వహిస్తున్న కోళ్ల ఫారం కారణంగా సమీప నివాస గృహాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోళ్ల ఫారం నుంచి వెలువడుతున్న దుర్వాసనతో రోజువారీ జీవనం దుర్భరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు కోళ్ల ఫారం యజమానుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జనావాసాల మధ్య కోళ్ల ఫారం నిర్వహించడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోళ్ల ఫారాన్ని ఇతర ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని గంగాపురి ఐదవ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

## ఇంటి నిర్మాణానికి అనుమతి ఇప్పించండి సారు...


- ధర్మారం మండల కేంద్రం లో ఓ నిరుపేద మహిళ ఆవేదన

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 13:**



ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రానికి చెందిన గుమ్ముల పద్మ తన సొంత స్థలం సర్వే నెం.178/3/2 లో ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీ, మండల కార్యాలయాల్లో వినతి పత్రం అందజేసిన సంబంధిత అధికారులు స్పందించక పోవడంతో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశానని బాధితురాలు పద్మ తెలిపారు. తాను గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన నిరుపేద మహిళనని, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని, బొమ్మారెడ్డి పల్లి శివారు ధర్మారం గ్రామపంచాయతీ పరిధి లోని సర్వే నంబర్ 178/3/2లో తాను రెండు గుంటల భూమి కొనుగోలు చేసి తాత్కాలికంగా రేకులు వేశామని, తన స్థలంలో నివాస గృహం నిర్మించుకునేందుకు అనుమతి కోరుతూ సంబంధిత అధికారులకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని నెలలు గడిచినా ఇప్పటివరకు అనుమతి మంజూరు కాలేదని బాధితురాలు పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. నా ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వకపోవడమే కాకుండా నా స్థలం ధర్మారం కు చెందిన పూస్కూరి శ్రీనాథ్ రావు కు హద్దులు వేసి అక్కడ భూమి లేకున్నా అతని భూమి చెరువులో ఉండగా అతని సర్వే నం 178/1అ /ఇ/1/1/1కాగా, నా సర్వే నంబర్ పై ఉన్న నా భూమికి గతంలో విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబార్ లు కలిసి కాసులకు కక్కుర్తి పడి ఇంటి నిర్మాణానికి అక్రమంగా అనుమతి ఇచ్చారని ఆరోపించారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని, ధర్మారం లో పలువురు వ్యక్తులు ప్రభుత్వ భూములకు పట్టాలు పొంది గృహ నిర్మాణ అనుమతులు పొందుతున్న కానీ తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి అధికారులు అనుమతి మంజూరు చేయకపోవడం తో తాను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నానని, అయ్యా సారు దయచేసి సంబంధిత అధికారులు స్పందించి నా ఇంటి స్థలాన్ని, పట్టా కాగితాలను పరిశీలించి నా ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని లేని ఎడల నాకు చావే శరణ్యమని బాధితురాలు పద్మ విజ్ఞప్తి చేశారు.

## ఎల్‌నినో ప్రారంభమైంది



భూమధ్య రేఖ పసిఫిక్ మహా సముద్రంపై ఎల్‌నినో పరిస్థితులు ప్రారంభమైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం కొనసాగుతున్న నైరుతి రుతు పవనాల సీజన్‌లో ఈ వాతావరణ దృగ్విషయం మరింత బలపడే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. ఇండియన్ ఓషన్ డైపోల్(ఐఓడీ) తన బులెటిన్‌లో మధ్య, తూర్పు పసిఫిక్‌లో సముద్ర ఉష్ణోగ్రతలు వేడెక్కడం ఎల్ నినో పరిస్థితులకు అవసరమైన పరిమితిని దాటినట్లు వెల్లడించింది. కాగా మాన్‌సూన్ మిషన్ కపుల్డ్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్(ఎంఎంసీఎఫ్ఎస్) ద్వారా రూపొందిన అంచనాలు సీజన్ ముందుకు సాగుతున్న కొద్దీ ఎల్‌నినో తీవ్రమయ్యే అవకాశం ఉందని సూచిస్తున్నాయి.

## గత సంవత్సరం కంటే మెరుగ్గా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

- చివరి దశకు ధాన్యం కొను గోలు ప్రక్రియ: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, జూన్ 13 (ప్రజా తీర్పు )**



గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శనివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో కంటే మెరుగ్గా ధా న్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాల సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 415 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి ముగించడం జరిగిందన్నారు. చివరి దశకు ధాన్యం కొను గోలు ప్రక్రియ చేరుకుందని 90,669 రైతుల నుండి 4,01,033.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి73,429 మంది రైతులకు 786.06 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేయడం జరిగింది అన్నారు రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మిల్లుల వద్ద త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

## సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

**పాపన్నపేట/మెదక్ జూన్ 13: (ప్రజాతీర్పు)**



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, సమస్యలు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. శనివారం పాపన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి, వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బోరుబావులకు విద్యుత్ మోటార్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపడమే తమ బాధ్యత అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని, ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడవాలన్నదే తన ఆకాంక్ష అని మైనంపల్లి హన్మంతరావు తెలిపారు.



## నర్సంపేటలో రిపోర్టర్‌పై దాడిని ఖండించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జూన్ 13 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో శాంతిభద్రతలను గాలికి వదిలేయడం వల్లనే నిన్న రిపోర్టర్‌పై దాడి జరిగినట్లు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లిడాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. వార్తా సేకరణ కోసం విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్‌పై దాడి జరగడం నర్సంపేటలో శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత రిపోర్టర్‌కు న్యాయం చేయాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులు ఎప్పటికీ సహించరని లిడాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు,ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు, బి జె వై ఎం జిల్లాఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ ,పులిపాక అశోక్,శోభన్,సామల ప్రవీణ్,చిలువేరు అన్వేష్,గోస్కుల సందీప్ ,చందు,యశ్వంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు గాయాలు

**రామగిరి, జూన్ (ప్రజాతీర్పు):**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి సురేష్ విధి నిర్వహణలో ప్రమాదానికి గురయ్యాడు. రోజువారీ పనిలో భాగంగా తాటి చెట్టుపైకి ఎక్కిన సురేష్ ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని బంగారు స్వామి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తాటి సురేష్‌కు చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న గీత కార్మికులకు తగిన భద్రతా చర్యలు, రక్షణ పరికరాలు అందించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉమ్మడి కమాన్‌పూర్ మండలం మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి తెలిపారు.

# అశ్వారావుపేటలో 'కార్' హై స్పీడ్: లీడర్ల గ్రూపు రాజకీయాలపై తిరగబడ్డ గులాబీ సైన్యం!

- కార్యకర్తల చేతిలోకి కార్ స్టీరింగ్.. లీడర్లు గ్రూపులు పెంచితే ప్రజల మధ్యనే నిలదీస్తాం!

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 13 (ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలు, సొంత పార్టీలోనే ఉంటూ వర్గ రాజకీయాలకు పాల్పడుతున్న కొందరు నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల, నియోజకవర్గ స్థాయిల్లో కొందరు నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం గ్రూపులను ప్రోత్సహిస్తున్నారని, ఇలాంటి ధోరణులను ఇకపై సహించబోమని ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తే ఎంతటి పెద్ద నాయకుడైనా ప్రశ్నించడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు.

### కార్యకర్తలే పార్టీకి అసలైన బలం

పార్టీ బలహీనపడేలా వర్గాలుగా విడిపోయి రాజకీయాలు



చేస్తే చూస్తూ ఊరుకోమని కార్యకర్తలు హెచ్చరించారు. పార్టీని కాపాడుకునేందుకు సరిహద్దుల్లో దేశాన్ని రక్షించే సైనికుల్లా అప్రమత్తంగా పనిచేస్తామని పేర్కొన్నారు. నాయకులు తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనబెట్టి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యకర్తలను కలుపుకొని పోకపోతే పార్టీకి నష్టం తప్పదని, ఆ పరిస్థితికి నాయకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. పార్టీ భవిష్యత్తు కోసం అవసరమైతే తామే ముందుండి పోరాటం చేస్తామని తెలిపారు.

### గ్రామగ్రామానా కేసీఆర్ నామస్మరణ

నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలను పలకరించిన ప్రతిచోటా "మళ్లీ కేసీఆరే కావాలి" అనే నినాదం వినిపిస్తోందని కార్యకర్తలు చెబుతున్నారు. గత పాలనలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా, అభ్యర్థి ఎవరైనా సరే తామంతా గ్రూపు రాజకీయాలను పక్కనబెట్టి కారు గుర్తు విజయం కోసం పని చేస్తామని స్పష్టం చేశారు.


### త్వరలో కారు పార్టీలోకి భారీ వలసలు..?

అశ్వారావుపేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు ఊపందుకోవడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. క్షేత్రస్థాయిలో పెరుగుతున్న ప్రజా మద్దతు, కార్యకర్తల చురుకుదనం చూస్తుంటే రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు పెరిగే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నియోజకవర్గంలో కారు జోరు పెరుగుతుండగా, పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నాయి.

## కెప్టెన్ కమాల్

# తొలి వన్డేలో అఫ్గాన్‌పై భారత్ ఘన విజయం

**కెప్టెన్ కమాల్ టీమిండియా కెప్టెన్సీ అందుకున్న తర్వాత శుభ్‌మన్ గిల్ (66 బంతుల్లో 11ఫోర్లు, 2 సిక్సర్లతో 84 నాటౌట్) బ్యాట్‌తో అదరగొడతున్నాడు. ఐపీఎల్, టెస్టు ఫామ్‌ను కొనసాగిస్తూ క్లాసిక్ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో అఫ్గానిస్థాన్‌తో వనే ?డసిరీస్‌ను భారత్ అదిరిపోయే విజయంతో ఆరంభించింది.**



### దంచికొట్టిన గిల్ గుర్బాజ్ సెంచరీ వృథా

ధర్మశాల: టీమిండియా కెప్టెన్సీ అందుకున్న తర్వాత శుభ్‌మన్ గిల్ (66 బంతుల్లో 11ఫోర్లు, 2 సిక్సర్లతో 84 నాటౌట్) బ్యాట్‌తో అదరగొడతున్నాడు. ఐపీఎల్, టెస్టు ఫామ్‌ను కొనసాగిస్తూ క్లాసిక్ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో అఫ్గానిస్థాన్‌తో వనే ?డసిరీస్‌ను భారత్ అదిరిపోయే విజయంతో ఆరంభించింది. ధర్మ శాల స్టేడియంలో శనివారం వర్షం అంతరాయం మధ్య సాగిన తొలి వన్డేలో7 వికెట్ల తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. 25 ఓవర్లకు కుదించిన ఈ పోరులో 195 పరుగుల లక్ష్యాన్ని భారత్ 22.5 ఓవర్లలో మూడే వికెట్లు కోల్పోయిఛేదించింది. కేఎల్ రాహుల్(19 బంతుల్లో 4ఫోర్లు, 3 సిక్సర్లతో 39 నాటౌట్), ఇషాన్(34) కూడా రాణించారు. తొలుత రెహ్మానుల్లా గుర్బాజ్ (51 బంతుల్లో 8ఫోర్లు, 8 సిక్సర్లతో 102) మెరుపు సెంచరీతో అఫ్గన్ 24.5 ఓవర్లలో 194 రన్స్‌కు ఆలౌటైంది. భారత అరంగేట్రం బౌలర్లు గుర్నూర్ బ్రార్(3/27), హర్ష్‌దూబే(3/47) మూడేసి వికెట్లతో ఆకట్టుకున్నారు. గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మూడు వన్డేల సిరీస్‌లో రెండో మ్యాచ్ 17న లక్నోలో జరుగనుంది.

#### గిల్ జోరు

అఫ్గాన్‌తో టెస్టులో సెంచరీతో ఆకట్టుకున్న గిల్ వైట్ బాల్ ఫార్మాట్‌లోనూ అదే ఊపు చూపించాడు. గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చిన రోహిత్ శర్మ(16) ఛేదన ఆరంభంలోనే రనౌట్ రూపంలో నిరాశపరిచినా.. గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ జతగా దూకడుగా ఆడాడు. ఇద్దరూ అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడుతూ బౌండరీలు బాదారు. శుభ్‌మన్ తన మార్కు క్లాసిక్ షాట్లతో 37 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన రషీద్‌ఖాన్..కిషన్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో రెండో వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. చాలా రోజుల తర్వాత వన్డేల్లోకి వచ్చిన వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(12) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. అయినా మరో ఎండ్‌లో శుభ్‌మన్ అందమైన షాట్లతో తన ధాటిని కొనసాగించగా.. అతనికి రాహుల్ తోడయ్యాడు. తన స్టయిల్‌కు భిన్నంగా రాహుల్ దూకుడు చూపెట్టాడు. 22వ ఓవర్లో రెహమాన్‌ను లక్ష్యంగా చేసుకుంటూ వరుసగా 6,4,4,6తో 20 పరుగులు పిండుకున్నాడు. అదే ఊపులో అజ్మతుల్లా



ఓమర్‌జాయ్‌య బౌలింగ్‌లో గిల్ ఫోర్ కొట్టగా..రాహుల్ 4,4తో మ్యాచ్ ముగించాడు.

#### గుర్బాజ్ ధనాధన్

అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ హీరోగా నిలిచాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అఫ్గాన్‌ను ముందుండి నడిపించాడు. అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఫోర్, సిక్స్‌తో తన ఉద్దేశమేంటో చెప్పాడు. భారత పేసర్ గుర్నూర్ తన తొలి ఓవర్‌లోనే ఇబ్రహీం జద్రాన్(1)ను ఔట్ చేయగా.. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో అటల్(0), రెహమత్ షా(3)ను పెవిలియన్ చేర్చి 26/3తో అఫ్గాన్‌ను కష్టాల్లోకి నెట్టాడు.అయినా గుర్బాజ్ వెనక్కుతగ్గలేదు. కెప్టెన్ హష్మతుల్లా(27)తో కలిసి ముందుకు నడిపించాడు. స్పిన్నర్ హర్ష్‌దూబే 8వ ఓవర్లో 4,6 కొట్టిన అతను.. ప్రసిథ్ ఓవర్లో 4,4తో25 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన గుర్బాజ్.. భారీ షాట్లతో విరుచుకుపడి 48 బంతుల్లోనే వంద మార్క్ అందుకుని అఫ్గన్ తరఫున వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రమాదకరంగా మారుతున్న గుర్బాజ్‌ను నితీశ్..క్లీన్‌బౌల్డ్ చేయడంతో నాలుగో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత బ్రార్, హర్ష్‌దూబే, నితీశ్ చెలరేగడంతో అఫ్గానిస్థాన్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆలౌటైంది.

**సంక్షిప్త స్కోర్లు: అఫ్గానిస్థాన్: 24.5 ఓవర్లలో 194 ఆలౌట్ (గుర్బాజ్ 102, బ్రార్ 3/27, దూబే 3/47), భారత్: 22.5 ఓవర్లలో 195/3(గిల్ 84 నాటౌట్, రాహుల్ 39 నాటౌట్, రషీద్ 1/37)**

#### వాట్ ఏ క్యాచ్ గిల్..

ఈ మ్యాచ్‌లో గిల్ ఓ అద్భుత క్యాచ్ తో ఫిదా చేశాడు. 22వ ఓవర్లో హర్ష్ దూబే వేసిన బంతిని అఫ్గాన్ బ్యాటర్ అల్లా గజన్‌ఫర్ పుల్ షాట్ ఆడేందుకు ప్రయత్నించగా.. టాప్ ఎడ్జ్ తీసుకున్న బాల్ అత్యంత వేగంగా ఫస్ట్ స్లిప్ వైపు దూసుకెళ్లింది. ఆ సమయంలో గిల్ మెరుపు వేగంతో ఎడమ వైపునకు గాల్లోకి డైవ్ చేస్తూ ఒంటి చేత్తో క్యాచ్‌ను ఒడిసిపట్టుకోవడంతో ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులంతా షాకయ్యారు.

**వన్డేల్లో వేగంగా 3000 రన్స్ చేసిన భారత తొలి బ్యాటర్ గిల్. తను 61 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కు అందుకొని ధవన్ (72 ఇన్నింగ్స్‌లు) రికార్డును బ్రేక్ చేశాడు.**

**అంతర్జాతీయ క్రికెట్‌లో ఓపెనర్‌గా రోహిత్ 16 వేల రన్స్ పూర్తి చేసుకున్నాడు. సెహ్వాగ్ (16,119) తర్వాత ఈ ఘనత సాధించిన భారత రెండో ఓపెనర్‌గా నిలిచాడు.**

## బి ఎల్ వో సమావేశానికి ప్రతి గ్రామము నుండి అందరు హాజరుకావాలి

- మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ పిలుపునిచ్చారు.

**(కపిల్ వాగ్మారే సి ఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 13**



నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మరియు బైంసా పట్టణంలోని ఆయా గ్రామాల వారీగా నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆదేశాల మేరకు ముధోల్ నియోజకవర్గం లోని బి ఎల్ ఓ సమావేశము కలదు కావున ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున బూత్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ఎస్ ఐ ఆర్ 2026 మీద శిక్షణ శిబిర కార్యక్రమం శ్రీ బంకిట్ హాల్ లో ఉదయం 11 గంటలకు, భైంసా బూత్ కమిటీ సంబంధించిన పార్టీ అబ్జర్వర్ భూక్యా కొట్టే నాయక్, రావడం జరుగుతుంది. ప్రతి ఒక్క బూత్ స్థాయి నుండి రావాలని తెలపడం ఓయ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆత్మ చైర్మన్ లు, ఆత్మ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంస్థల నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, హాజరుకావాలనీ , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రావుల గంగారెడ్డి, మొదలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తానూర్ మండల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని ఎస్ ఐ ఆర్ పైన పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని. మాజీ ఎమ్మెల్యే బ్రూస్లీ నారాయణరావు పటేల్ పేర్కొనడం జరిగింది.




## సింధు సెమీస్‌తోనే సరి

సిడ్నీ: భారత స్టార్ షట్లర్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో నిరాశ ఎదురైంది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో మూడో సీడ్ సింధు 20-22, 12-21తో టాప్ సీడ్ జపాన్ క్రీడాకారిణి అకానె యామగూచి చేతిలో వరుస గేమ్స్‌లో ఓటమి చవిచూసింది. 43 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో, తొలి గేమ్‌లో సింధు గట్టి పోటీ ఇచ్చి ఒక దశలో గేమ్ పాయింట్ సాధించినప్పటికీ దాన్ని గెలుపుగా మలచడంలో విఫలమైంది. రెండో గేమ్‌లో యమగూచి పూర్తిగా ఆధిపత్యం ప్రదర్శించి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.

## ఇటు హీరోయిన్‌గా అటు లాయర్‌గా.. అబ్బో ఈ అందాల భామ మామూల్ది కాదు గురూ..!

సినీ పరిశ్రమలో చాలా మంది హీరోయిన్స్ వేరే ఫీల్డ్స్?లో చదువుకుని అనుకోకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినవారే. కొందరు డాక్టర్.. మరికొందరు లాయర్.. ఇంకొందరూ ఇంజనీరింగ్ చదువుతూనే ఫ్యాషన్ పై ఆసక్తితో ఇండస్ట్రీలోకి వస్తారు. ఓవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు తాము కోరుకున్న కలలవైపు అడుగులు వేస్తుంటారు. ఇక ఇప్పుడు ఓ హీరోయిన్ కూడా అటు లాయర్ గా ఉన్నత చదువులు చదువుతూ ఇటు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటుంది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అనుకుంటున్నారా ?.. తనే మాళవిక శర్మ. మాళవిక శర్మ.. ముంబైకి చెందిన ఈ బ్యూటీ బ్యాచిలర్స్ లా చదువుతున్న సమయంలోనే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇక వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ముందుగా కొన్ని యాడ్స్ చేసింది. ముంబైలోని రిజ్వి లా కాలేజీలో చదివిన మాళవిక.. క్రిమినాలజీ స్పెషలైజేషన్ బ్రాంచ్ లో లా చేసింది. లా చేస్తున్న సమయంలోనే మాస్ మాహరాజా రవితేజ సరసన నేల టికెట్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఇక ఈసినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత రెడ్, కాఫీ విత్ కాదల్ సినిమాల్లో మెరిసింది. అయితే ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు రాలేదు.









## డ్యాన్స్.. నా ఫిట్‌నెస్ మంత్రం

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్. దక్షిణాది చిత్రసీమలో మరో అడుగు వేసింది. దేవరతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. 'పెద్ది'తో పెద్ద సక్సెస్ తన బుట్టలో వేసుకుంది. ఈ చిత్రంలో అందం, అభినయంతో సత్తా చాటింది. ఈ సందర్భంగా జగదేకవీరుడి కుమారుడితో జతకట్టిన ఈ అతిలోక సుందరి కుమార్తె పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి. చాలామంది కాలక్షేపం కోసం డ్యాన్స్ నేర్చుకుంటారు. నేను ఇష్టంతో నేర్చుకున్నాను. నాకు డ్యాన్స్ అంటే ఒక ఎమోషన్. శాస్త్రీయ నృత్యం అంటే మహా ఇష్టం. కథక్ నేర్చుకున్నాను. ఇప్పటికీ నృత్య సాధన కొనసాగిస్తూనే ఉన్నా. ఇది నాకు శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఆరోగ్యాన్ని అందించింది. ఎవరైనా బరువు తగ్గాలనుకుంటే రామ్‌చరణ్‌తో కలిసి డ్యాన్స్ చేస్తే చాలు.. సింపుల్‌గా వెయిట్‌లాస్ అవుతారు. మేము మూడు, నాలుగురోజులపాటు సాంగ్ షూటింగ్ చేసినప్పుడు చివరిరోజు డ్యాన్సర్లందరూ స్లిమ్‌గా అయినట్లు నాకు అనిపించింది. అంతలా డ్యాన్స్ చేసేస్తారు. తన వేగాన్ని అందుకోవడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో డీప్‌ఫేక్, ఏఐ ఆధారిత ఫొటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి ఘటన 15 ఏళ్ల వయస్సులో నాకే ఎదురైంది.ఇంటర్నెట్‌లో లోపించిన నైతికత ఆ క్షణంలో నాకు తెలిసొచ్చింది. ఆ పీడకల ఇప్పటికీ నన్ను వెంటాడుతూనే ఉంది. మా అమ్మ సినీ ఇండస్ట్రీలో ఒక తారలా మెరిసింది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా అద్భుతమైన పాత్రల్లో అలరించింది. అందుకే ఆమెకు అభిమాని కానివారంటూ ఎవరూ ఉండరు. నేను కూడా ఆమె అభిమానినే. అమ్మకు తగిన వారసురాలు అనిపించుకునే ప్రయత్నం చేస్తాను. వ్యక్తిగత జీవితాన్ని చెప్పుకొంటే కూడా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టి కొంతమంది పైశాచిక అనందాన్ని పొందుతున్నారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని నా జీవితంలో ఎదురైనా ఓ బాధాకరమైన విషయాన్ని బహిరంగంగా మాట్లాడాను.



## సహజత్వానికి దగ్గరగా ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు

'టీమ్ అంతా ప్రాణం పెట్టి పనిచేసిన సినిమా ఇది. ఈ మూవీలో కోర్ట్ డ్రామాతో పాటు సస్పెన్స్ బాగుంటుంది. ఈ సినిమా సహజత్వానికి దగ్గరగా ఉంటుంది. కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉంటుంది. 19న వస్తున్నాం. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని వడ్డే నవీన్ ఆశాభావం వెలిబుచ్చారు. ఆయన కథానాయకుడిగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. రాశీసింగ్, శిల్పా తులస్కర్ కథానాయికలు. కమల్‌తేజ నార్ల దర్శకుడు.ఈ నెల 19న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో వడ్డే నవీన్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అగ్ర దర్శకుడు వి.వి.వినాయక్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. టీమ్ అంతా ఎంతో ఇష్టంతో, కష్టపడి చేసిన సినిమా ఇదని దర్శకుడు కమల్‌తేజ నార్ల చెప్పారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020